


ఆదిలాబాద్-మంచిర్యాల



తెలుగు దినపత్రిక
# సూర్య

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

శుక్రవారం జనవరి 19 2024 8 పేజీలు

# పుట్టగొడుగుల్లా బెల్టు షాపులు

- మౌనంగా ఎక్సైజ్ అధికారులు
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జోరుగా బెల్ట్ దందా



3 లో

# మా బిల్లులు ఇంకెప్పుడిస్తరు ?

- అప్పుల్లో కూరుకుపోయిన సర్పంచ్లు- అభివృద్ధి బిల్లుల పెండింగ్తో మనోవేదన
- బిల్లులు రాకుంటే గతేంటని ఆందోళన
- నెలాకరులోగా ముగియనున్న గ్రామ పంచాయతీల పదవి కాలం




2 లో

# నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,జనవరి18,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో గల మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి,ముఖ్య ప్రణాళిక అధికారి జి.సత్యంలతో కలిసి నియోజకవర్గ స్థాయి అధికారులతో అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనులను పర్యవేక్షించి సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఒక సమావేశం ఏర్పాటు చేసుకొని శాఖల వారిగా కొనసాగుతున్న అభివృద్ధి పనుల ప్రగతిపై ఆయా శాఖల అధికారులు అందించే వివరాల ప్రకారం పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని తెలిపారు.



తరువాయి..8లో

# ప్రజాపాలన దరఖాస్తుల క్షేత్ర పరిశీలన పకడ్బందీగా చేపట్టాలి

## - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ఆదిలాబాద్ ప్రతినిధి,జనవరి 18 సూర్య మేజర్ న్యూస్**

ప్రజాపాలన దరఖాస్తుల క్షేత్ర పరిశీలన పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజాపాలన దరఖాస్తుల క్షేత్ర పరిశీలన, ప్రజావాణిలో దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు, పీఎం-జన్ మన్ పథకం అమలుపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన దరఖాస్తుల డేటా నమోదు ప్రక్రియ పూర్తయినందున క్షేత్ర పరిశీలనకు అధికారులు సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు.ప్రభుత్వ మార్గదర్శకాలకు పాటిస్తూ,పారదర్శకంగా దరఖాస్తుల క్షేత్ర పరిశీలిన చేపట్టవలసి ఉంటుందని తెలిపారు.ఆధార్ కార్డు లేని వారికి తప్పనిసరిగా నమోదు చేయించాలని అన్నారు.అలాగే ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

తరువాయి..8లో

సూర్య

శుక్రవారం, 19 జనవరి 2024

# మా బిల్లులు ఇంకెప్పుడిస్తరు ?

- అప్పుల్లో కూరుకుపోయిన సర్పంచ్లు
- అభివృద్ధి బిల్లుల పెండింగ్తో మనోవేదన
- బిల్లులు రాకుంటే గతేంటని ఆందోళన
- నెలాకరులోగా ముగియనున్న గ్రామ పంచాయతీల పదవి కాలం

**ఆదిలాబాద్ జనవరి 18 సూర్య మేజర్ న్యూస్:**

మరికొన్ని రోజుల్లో పంచాయతీ పాలకవర్గాల ఐదేళ్ల పదవీకాలం ముగియ నున్నది. గ్రామాభివృద్ధి కోసం అప్పుచేసి మరీ పాటుప డిన సర్పంచ్లు సకాలంలో బిల్లులు రాక మనోవేదనకు గురవుతున్నారు.రోజులు దగ్గరపడుతున్న కొద్దీ సర్పంచుల్లో ఆందోళన రెట్టింపవుతున్నది. లక్షల్లో ఖర్చు చేసి పనులు పూర్తి చేస్తే వడ్డీలు కట్టలేక ఆస్తులను అమ్ముకునే దుస్థితికి చేరుకున్నామని వాపోతున్నారు.




### కేంద్ర ఆర్థిక సంఘం నిధులే ఆసరా

జిల్లాలో 474 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులను జనాభా ప్రతిపాదికన మంజూరు చేస్తారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఏడాదిన్నర నుంచి అతీగతీ లేవు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులే గ్రామ పంచాయతీలకు దిక్కుగా నిలిచాయి. ఈ నిధులు సిబ్బంది జీతాలు, కరెంట్ బిల్లులకే సరిపోతున్నాయి.గ్రామాల్లో కొనుగోలు చేసిన ట్రాక్టర్ ఈఎంఐ,డీజిల్, మురుగు కాల్వల శుభ్రం, వీధిలైట్లు, వాటర్ పైపుల లీకేజీలు, రోడ్ల శుభ్ర తకు వెచ్చించారు. ఈ నిధులు చాలకపోవడంతో కొంతమంది సర్పంచ్లు అప్పు చేసి ఖర్చు పెట్టారు. దీంతో పాటు గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు సైతం లక్షల్లో అప్పు తెచ్చి పనులు చేశారు. 20 నెలల నుంచి ఈ బిల్లులు రాకపోవడంతో సర్పంచ్లు ఆవేద నలో మగ్గుతున్నారు. పదవీకాలం దగ్గర పడుతున్న కొద్దీ వారిలో ఆందోళన ఎక్కువవుతున్నది. వడ్డీకి తెచ్చి మరీ గ్రామాభివృద్ధి కోసం పాటుపడితే బిల్లులు చెల్లించకపోవడంతో మనోవేదనకు గురవుతున్నారు.

### పదవీకాలం ముగిసేలోగా చెల్లించేనా?

గతేడాది బిల్లుల కోసం సర్పంచులు పట్టుబట్టగా అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ఎన్నికల కోడ్ కారణంగా బిల్లులకు బ్రేక్ పడింది. ఎన్నికల అనంతరం ప్రభుత్వం మారడంతో సర్పంచ్లకు ఏం చేయాలో పాలుపోవడం లేదు. మెజార్టీ పంచాయతీల సర్పంచులు బీఆర్ఎస్ పార్టీకి చెందినవారే కావడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తేలేకపోతున్నారు. ఈలోగా గ్రామ పంచాయతీల ఐదేళ్ల పదవీకాలానికి సమయం దగ్గర పడడంతో అసలుకే ఎసరు వచ్చింది. పదవీకాలం ముగిసే ఈ నెలాఖరులోపు బిల్లులు చెల్లిస్తారా లేదా అనే విష యంపై ప్రభుత్వ పెద్దల నుంచి స్పష్టత లేకుండా పోయింది. అప్పుతెచ్చి గ్రామాభివృద్ధి కోసం ప్రయాస పడిన తమ గతేంటని సర్పంచులు వాపోతున్నారు.

### రూ.25 లక్షల బిల్లులు రావాలి

**-కల్యాణి మహేందర్ జాదవ్ సావర్గం గ్రామ సర్పంచ్ నేరడిగొండ మండలం**

మా గ్రామంలో చాలా అభివృద్ధి పనులు చేశాను. 20 నెలల నుంచి చేసిన పనులకు బిల్లులు రావడం లేదు. అప్పు తెచ్చి పనులు పూర్తి చేశా.అదేవిధంగా మంజూరైన గ్రామ పంచాయతీ నిర్మాణం కోసం అప్పు చేశా. నాకు రూ. 25 లక్షల బిల్లులు రావాల్సి ఉంది.ఈ నెలతో మా పదవీకాలం ముగిస్తుంది. మాకు రావాల్సిన బిల్లులు త్వరగా ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ గోడం నగేష్



**నేరడిగొండ జనవరి 19 సూర్య మేజర్ న్యూస్,**

బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, చిన్నాన కొడుకు జాదవ్ అంబారావు ఇటీవల లక్ష్మణచాంద మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి,ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందారు.విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ గోడం నగేష్ గురువారం నేరడిగొండ మండలంలోని రాజూరా గ్రామాన్ని సందర్శించి అంబారావు మృత దేహాన్ని వద్ద నివాళులు అర్పించారు.బాధిత కుటుంసభ్యులను పరామర్శించారు. అనంతరం ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట తాంసి మండల జడ్పీటీసి తాటిపెల్లి రాజు,మాజీ జెడ్పీటీసి కృష్ణకుమార్ తదితరులు ఉన్నారు.

## ఇంతట్లో కుట్టు మిషన్ల పంపిణీ లేనట్లేనా ?

**-వెంటనే పంపిణీ చేయాలని కోరుతున్న లబ్ధిదారులు**

**బోథ్ ,జనవరి 19 సూర్య మేజర్ న్యూస్**

గత బిఆరెస్ ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా మంజూరు,చేసిన కుట్టు మిషన్ల పంపిణీ ఇంతట్లో లేనట్లేనా, అని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు.స్థానిక ఎన్నికల మూడు నెలల ముందు బిఆరెస్ ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా కుట్టు మిషన్లు




మాంజరు చేసింది, అయితే ప్రతి నియోజకవర్గంలో మైనారిటీల నుంచి కుట్టు మిషన్ల కోసం బోథ్ నియోజకవర్గ మైనారిటీ, లబ్ధిదారులు అప్పటి ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు,కు దరఖాస్తులు అందజేశారు.లబ్ధిదారుల ఎంపిక అనంతరం నియోజకవర్గానికి దాదాపు మూడు వందల కుట్టు మిషన్లు జిల్లా మైనార్టీ కార్యాలయానికి చేరుకున్నాయి.అప్పటి తమకు ఎమ్మెల్యే టికెట్ రావడంలేదని,వాటి పంపిణీ దృష్టి పెట్టలేదు.అదే సమయంలో ఆదిలాబాద్ నియోజకవర్గంలో అప్పటి ఎమ్మెల్యే జోగు రామన్న ,లబ్ధిదారులకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు.కానీ బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే పంపిణీ చేయలేదు,దాంతో మహిళలు ఆశతో ఎదురు చూసిన ఫలితం లేకుండా పోయిందని, లబ్ధిదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైన నూతన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మంజూరైన కుట్టు మిషన్ల పంపిణీ పై దృష్టి సారించాలని మైనార్టీ మహిళ లబ్ధిదారులు కోరుతున్నారు.

## అక్రమంగా చేపట్టిన నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు

**ఆదిలాబాద్ జనవరి 17 సూర్య మేజర్ న్యూస్**



అదిలాబాద్ పట్టణంలోని 12వ వార్డు న్యూ హౌజింగ్ బోర్డ్ పరిధిలోని సర్వే నంబర్ 161/ఏ లో మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని,యువజన కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం మున్సిపల్ కమిషనర్ ఏ శైలజను తన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్ రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా దుకాణాల నిర్మాణాలు చేపడుతున్నారని అన్నారు.అధికారుల ముందే ఇంత అక్రమలు జరుగుతున్న, పట్టించుకోకపోవడం సరికాదన్నారు. అదేవిధంగా ఈ నిర్మాణాల కోసం మున్సిపల్ ఆధ్వర్యంలో నాటిన ఏళ్లనాటి చెట్లను కూడా నరికి వేశారని తెలిపారు.రోడ్డుపైనే ఇంత దర్జాగా చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.పట్టణంలో ఉన్న కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాలను గుర్తించి కబ్జా కాకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ ను కోరినట్లు తెలిపారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ హర్షాత్,ఎస్సీ సెల్ నియోజకవర్గ చైర్మన్ రాహుల్,కాంగ్రెస్ పార్టీ మవల మండల అధ్యక్షుడు శేఖర్,భూమేష్, ఫైయిమ్, ముత్యాల సురేష్, తదితరులు ఉన్నారు.

## గ్రామంలో మౌలిక వసతులు కల్పించాలి

### ఐటీడీఏ పీవోకు వినతి పత్రం అందించిన కాంగ్రెస్ నేతలు

**బజార్ హత్నూర్ జనవరి 18,సూర్య న్యూస్,**

మండలంలోని గిరిజాయి గ్రామానికి రోడ్డు సౌకర్యం,చౌక ధరల దుకాణం,పోడు భూముల్లో బోరుబావుల నిర్మాణం తోపాటు మౌలిక వసతులు, కల్పించాలని కోరుతూ గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి ఆధ్వర్యంలో గిరిజనులు ఐటీడీఏ పీవో చహత్ బాజ్పాయ్ ను కలసి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పసుల చంటి మాట్లాడుతూ, గ్రామంలో మౌలిక వసతులు కల్పించాలన్నారు,అటవీశాఖ అధికారులు రైతులకు సహకరించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు, రోడ్డు సౌకర్యానికి అన్ని రకాల అనుమతులు ఇవ్వాలని కోరారు, అధికారులను గ్రామానికి పంపి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఐటిడిఎ పిఓని కోరారు వెంటనే ఐటీడీఏ ఉన్నతాధికారులను గ్రామానికి పంపించి సమస్యలు తెలుసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు తొడసం ధనలక్ష్మి, బజార్హత్నూర్ మండల నాయకులు శేఖర్ సమన్పల్లి, గుడిహత్నూర్ మండల అధ్యక్షుడు మల్యాల కరుణాకర్,సోనాల మండల సీనియర్ నాయకులు యువ న్యాయవాదిసిరిపురంమహేష్,గ్రామ పటేల్ యువకులు పాల్గొన్నారు.



సూర్య

శుక్రవారం, 19 జనవరి 2024

## గ్రామంలో ప్రమాదాల నివారణకు కృషి

### -సిరికొండ యువసేన అధ్వర్యంలో స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు



**సిరికొండ ,జనవరి 19 సూర్య మేజర్ న్యూస్,**

గ్రామంలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు,మండల సిరికొండ యువసేన అధ్వర్యంలో గురువారం స్పీడ్ బ్రేకర్ లను ఏర్పాటు చేశారు,ఈ సందర్భంగా ఏ ఎస్సై రమేష్ మాట్లాడుతూ, ప్రతి వాహనదారులు, రోడ్డు నియమ నిబంధనలను,తప్పకుండా పాటించాలన్నారు.రోడ్డు పక్కనే ఉన్న పాఠశాల పిల్లలకు జాగ్రత్త కోసం ప్రమాదాల నివారణకు వాహన దారులు స్పీడ్ ను తగ్గించుకోవడం మంచిదని అన్నారు.ఈ కార్యక్రమంలో యువసేన అధ్యక్షుడు సైని స్వామి,మాజీ సర్పంచ్ పెంటన్న, మల్లేష్ ఆశీల దత్తు,సాయి కృష్ణ, ప్రవీణ్, మహేష్, రవి, బొడ్డు దత్తు, తదితరులు పాల్గొన్నారు.

## గంగాపూర్ వంతెన పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**కడెం,జనవరి 19 సూర్య మేజర్ న్యూస్,**

గిరిజన గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం మధ్యాహ్నం ఒంటిగంటకు నిర్మల్ జిల్లా కడెం మండలంలోని మారుమూల గ్రామమైన పాత గంగాపూర్ పంచాయతీ పరిధిలోని గిరిజన గ్రామాల్లో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు.అనంతరం గంగాపూర్ వంతెన పనులు నిలిచిపోయిన ప్రాంతాన్ని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పరిశీలించి మాట్లాడారు. గంగాపూర్ వంతెన నిర్మాణ పనులను త్వరితగతిన పున ప్రారంభం అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. అలాగే గంగాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలలోని సమస్యలను త్వరిత గతిన పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఎంపీపీ అలెగ్జాండర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేష్ యాదవ్,స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భైంసా పట్టణ సిఐగా రాజారెడ్డి బాధ్యతల స్వీకరణ

**భైంసా,జనవరి 18,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణ సి.ఐగా రాజారెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు.అంతకుముందు భైంసా పట్టణ సిఐగా పనిచేసిన ఎల్.శ్రీను బదిలీపై వెళ్లారు.జగిత్యాల డిసిఆర్బి ఇన్స్పెక్టర్‌గా పనిచేసిన రాజారెడ్డిని భైంసా పట్టణ సిఐగా నియామకం చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకై పాటుపడతానని,అంతేగాకుండా ప్రజలందరూ సహకరించాలని కోరారు.అనంతరం ఆయన భైంసా ఏఎస్పీ సుభాష్ క్రాంతిలాల్ పాటిల్‌ను కలిశారు.అనంతరం పోలీసు సిబ్బంది బదిలీ సిఐ,నూతన సిఐలను ఘనంగా సన్మానించారు.



# పుట్టగొడుగుల్లా బెల్టు షాపులు

### - మౌనంగా ఎక్సైజ్ అధికారులు.
### - ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జోరుగా బెల్ట్ దందా

**ఆదిలాబాద్ జనవరి 16 సూర్య మేజర్ న్యూస్**

ఎప్పుడైనా ఎక్కడైనా దొరుకుతుంది...ఇదేదో అత్యవసర పరిస్థితుల్లో తీసుకువెళ్లే 108 గురించో.. ఏ ఆసుపత్రి గురించో కాదండోయ్... పల్లెల్లో నిత్యం అందుబాటులో ఉండే బెల్ట్ షాపుల గురించి.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది. ఏ మారుమూల ప్రాంతంలో నైనా... ఏ సమయంలో నైనా మద్యం లభించే పరిస్థితి నెలకొన్నది.పల్లెల్లో 24 గంటలూ మద్యాన్ని విక్రయిస్తున్నారు.గల్లిగల్లికో బెల్టు షాపు.అన్న చందంగా జిల్లాలో వందకు పైగా బెల్టు దుకాణాలు అనధికారంగా నడుస్తున్నట్లు సమాచారం. గ్రామాల్లో చిన్న కిరాణ షాపులే మద్యం విక్రయాలకు ప్రధానంగా అడ్డాలుగా మారాయి. మరికొన్ని చోట్ల తడకలు వేసి చిన్న సైజు కల్లు దుకాణంలా మార్చి బెల్ట్ షాపు నడిపిస్తున్నారు.మంచిర్యాల, అదిలాబాదు, నిర్మల్, ఆసిఫాబాద్ జిల్లా కేంద్రాలతో పాటు శివారు ప్రాంతాల్లో బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. బెల్ట్ షాపుల్లో క్వాటర్కు రూ.30, బీరుకు రూ.20 అదనంగా వసూలు చేస్తున్నారు. బెల్ట్ షాపులు నిర్వహించడం చట్టవిరుద్ధమైనా.. ప్రజాప్రతినిధుల అండతో కొన్ని గ్రామాల్లో ఏకంగా బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నారు. అటు ఎక్సైజ్, ఇటు పోలీసు శాఖ మామూళ్ల మత్తులో పడి వాటిని పట్టించుకోవడం లేదని ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి.



### క్వార్టర్ కు రూ.30, బీరుకు రూ.20 అదనంగా వసూలు
### - మామూళ్ల మత్తులో పోలీసు, ఆబ్కారీ అధికారులు
### -కిరాణ షాపులే అడ్డా..

గ్రామాల్లో చిన్న కిరాణ షాపులే మద్యం విక్రయాలకు ప్రధానంగా అడ్డాలుగా మారాయి. మరికొన్ని చోట్ల త డకలు వేసి చిన్న సైజు కల్లు దుకాణంలా మార్చి బెల్ట్ షాపు నడిపిస్తున్నారు. మంచిర్యాల, అదిలాబాదు,నిర్మల్, ఆసిఫాబాద్ జిల్లా కేంద్రాలలో పాటు శివారు ప్రాంతాల్లో బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. బెల్ట్ షాపు ల్లో క్వాటరు రూ.30, బీరుకు రూ.20 అదనంగా వసూలు చేస్తున్నారు.

### షాపుల నిర్వహణకు వేలం

గ్రామాల్లో బహిరంగ వేలం ద్వారా బెల్ట్ షాపులు నిర్వ హిస్తున్నారని కొందరు గ్రామస్థులు పేర్కొంటున్నారు. బెల్ట్ షాపులు నిర్వహించడం చట్టవిరుద్ధమైనా ప్రజాప్రతినిధుల అండతో కొన్ని గ్రామాల్లో ఏకంగా బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నారనే గుసగుసలు కొనసాగుతున్నాయి.

### పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

నాలుగు జిల్లాలో బెల్ట్ షాపులున్న విషయం అందరికీ తెలుసు. కానీ సంబంధిత అధికారులకు మాత్రం ఎందుకు తెలియడం లేదో అర్థం కావడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### అధికారులకు ముడుపులు అందుతున్నాయా..?

అటు ఎక్సైజ్, ఇటు పోలీసు శాఖకు ముడుపులు అందుతున్నాయనే అనుమానాలు వెల్లువెత్తున్నాయి.ప్రతి షాపులో అమ్మకాలు కొనసాగడానికి ప్రతీ షాపునకు 2,000 రూపాయల నుంచి 4,000 వరకు చెల్లిస్తున్నారనే ప్రచారం జోరుగా కొనసాగుతున్నది.దీంతో అధికారులు సైతం వాటిని ప్రోత్సహిస్తున్నారు.ఎన్నికల సమయంలో షాపులను మూసివేసిన అధికారులు మళ్ళీ తెరిచినా పట్టించుకోవడం లేదు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బెల్ట్ షాపులు బంద్ చేయాలని భావించింది. ఆ మేరకు హడావిడి చేసిన అధికారులు మళ్లీ మామూళ్ల మత్తులో పడి వాటిని పట్టించుకోవడంలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మేము అధికారంలోకి వస్తే బెల్టు షాపులు మూసేయిస్తామని హామి ఇచ్చారు.ఇచ్చిన హామి ప్రకారం బెల్టు షాపుల పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### బజారున పడుతున్న కుటుంబాలు.

గ్రామాల్లో విపరీతంగా కొనసాగుతున్న బెల్టు షాపుల వల్ల గ్రామీణ,అమాయక జనం మత్తులో ఊగుతూ తమ కుటుంబాలను బజారు పాలు చేస్తున్నారు.ఇటీవల ఆదిలాబాద్ యాపల్ గూడ గ్రామంలో తండ్రి మద్యానికి డబ్బులు ఇవ్వలేదని,కొడుకు,తండ్రిని హత్య చేశాడు.ఇలా చెప్పుకుంటుపోతే చాలా అరుదైన సంఘటనలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి,పెట్టాలని పలువురు కోరుతున్నారు.

## రోడ్డు భద్రత నియమ నిబంధనలను, తప్పకుండా పాటించాలి

### ప్రారంభమైన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు

**నేరడిగొండ జనవరి 18 సూర్య మేజర్ న్యూస్**

వాహనదారులు ప్రతి ఒక్కరూ రోడ్డు నియమ నిబంధనలను పాటించాలని ఆర్వీ కన్సల్టెన్సీ బృందం నాయకులు ప్రసన్న కుమార్,అన్నారు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని గురువారం మండలంలోని రోల్ మామడ టోల్ ప్లాజ వద్ద ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత మాసుత్సవాలు,జనవరి 15 నుండి ఫిబ్రవరి 14 వరకు కొనసాగుతాయన్నరు. రోజు వారిగా వివిధ కార్యక్రమాల ద్వారా రోడ్డు భద్రత నియమ నిబంధనల,రోడ్డు భద్రత, ప్రమాదం నివారణ చర్యలు గురించి వివరించడం,వాహన చోదకులకు,వాహనదారులకు, అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ప్రతి వాహనదారుడు,వాహనాలు నడిపేటప్పుడు,తప్పకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సభ్యులు సురేంద్ర బాబు, ఆలం నసీమ్,కె ఎన్ ఆర్, సంస్థ ప్రాజెక్టు మేనేజర్ సూర్యనారాయణ,ప్రాజెక్టు ఇంచార్జి రామ్ మోహన్ రెడ్డి,పూసపత్రి వినేష్,పెట్రోలింగ్ సిబ్బంది, అంబులెన్సు సిబ్బంది పాల్గొన్నారు.



సూర్య
శుక్రవారం, 19 జనవరి 2024

# సర్పంచ్ లను పర్సన్ ఇన్చార్జిలుగా నియమించాలి

## -ఫకీర్ నాయక్ తాండా సర్పంచ్ అశ్విని పండిత్ జాదవ్

**కుబీర్,జనవరి 18,సూర్య మేజర్ న్యూస్**

సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో సర్పంచుల సమస్యలపై నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా కుబీర్ మండలం ఫకీర్ నాయక్ తాండా సర్పంచ్ అశ్విని




పండిత్ జాదవ్ మాట్లాడుతూ సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు వెంటనే పెండింగ్ బిల్లులను చెల్లించాలని అన్నారు.అంతేకాకుండా ఉప సర్పంచ్ల చెక్ పవర్ రద్దుచేసి గ్రామపంచాయతీ కార్యదర్శులకు జాయింట్ చెక్ పవర్ ఇవ్వాలని అన్నారు.ఎన్నికలు నిర్వహించే వరకు గ్రామ సర్పంచ్ లను పర్సన్ ఇన్చార్జీలుగా నియమించాలని వినతి పత్రంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్ లు రాథోడ్ శంకర్,రాజేందర్,అశోక్,చంద్రకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## పునరవాసితులకై

# వ్యవసాయ భూమి సర్వే చేసిన అటవీ అధికారులు



**కడెం,జనవరి 18,,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కడెం మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ గ్రామ సమీపంలో మైసంపేట్ రాంపూర్ గ్రామాల తరలింపు లో భాగంగా పునరావాసితుల కొరకు వ్యవసాయ భూమిని ఎఫ్ డీ ఓ భవాని శంకర్ అధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం జిల్ల సర్వేయార్లు కొలతలు తీసి సర్వే నిర్వహించరు . కొలతలు తీసి హద్దు కనిలను ఏర్పాటు చేస్తున్నారు. త్వరలో కొలతలు పూర్తి చేసి, పునరవసితులకు భూమి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ అనిత ,డిఆర్ఓ ప్రకాష్, రెవెన్యూ సర్వేయార్లు కిషన్, ఉమజి నరేందర్ అటవీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు

# మైక్ సెట్ ను విరాళంగా అందించిన ఉపాధ్యాయుడు

**భైంసా,జనవరి 18,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలంలోని వానల్ పాడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయుడు గణపతి తాను బోధిస్తున్న పాఠశాలకు 7000 రూపాయల విలువగల ఆహుజా కంపెనీ మైక్రోఫోన్,మైక్ సెట్ లను విరాళంగా అందించారు.ఈ సందర్భంగా పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గంగాధర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు ముందుకు రావడం ఆనందంగా ఉందని అన్నారు.అనంతరం పాఠశాలకు మైక్ సెట్ ను విరాళంగా అందించిన ఉపాధ్యాయుడు గణపతిని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.




# పదోన్నతి బాధ్యతను మరింత పెంచుతుంది

## అటవీ రేంజ్ అధికారి అప్పలకొండ

**ఆసిఫాబాద్ ప్రతినిధి 18 జనవరి సూర్య మేజర్ న్యూస్**



ప్రభుత్వ ఉద్యోగంలో పదోన్నతి మరింత బాధ్యతను పెంచుతుందని ఆసిఫాబాద్ అడవి రేంజ్ అధికారి అప్పలకొండ అన్నారు. ఆసిఫాబాద్ రేంజ్ పరిధిలో బీట్ అధికారిగా విధులను నిర్వహిస్తున్న కామరాజ్ కు సెక్షన్ అధికారిగా పదోన్నతి వచ్చి బదిలీ కాగా రేంజ్ కార్యాలయంలో ఆయనను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగంలో పదోన్నతి మరింత బాధ్యతను పెంచుతుందన్నారు. విధి నిర్వహణలో ఎటువంటి తర తమ బేధాలకు తావు లేకుండా చూడాలని అన్నారు. ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారులు యోగేష్, ప్రవీణ్ కుమార్, సరోజరాణి, రాజేశ్వర చారి, సెక్షన్ అధికారులు లక్ష్మణ్, అత్తరుద్దీన్, సాయిచరణ్, సత్యనారాయణ, భగవంతరావు, బీట్ అధికారులు స్వప్న, మహేష్, రజిత, ఉమారాణి, రవి, సుమన్, సాదిక్, రామ్మూర్తి పాల్గొన్నారు.

# ముక్తా సాల్వే మాంగ్ జయంతిని విజయవంతం చేయండి




**ఇంద్రవెల్లి జనవరి 18 సూర్య మేజర్ న్యూస్:**

ఈనెల28 తేదీన కాగ్నే ఫంక్షన్ హాల్లో నిర్వహించే ముక్తా సాల్వే మాంగ్ జయంతిని విజయవంతం చేయాలని మాంగ సమాజ్ జిల్లా అధ్యక్షులు గాదేకర్ పరుశురాం పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని ప్రెస్ క్లబ్ సమావేశంలో మాట్లాడారు ముక్తా సాల్వే మాంగ్ జయంతిని విజయవంతం చేయడానికి ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని సమస్త మాంగ్ సమాజ్ కుల పెద్దలు , బంధువులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. జయంతికి ఖానాపూర్ నియోజక వర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు.సమావేశంలో ఇంద్రవెల్లి మండల అధ్యక్షులు వాగ్మరే అంకుష్,మండల ప్రధాన కార్యదర్శి సముక రావ్,హరిదశ్, కంబ్లే జ్ఞానేశ్వర్, సాయిరాం,సాయి తదితరులు పాల్గొన్నారు.

# ముధోల్ మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**భైంసా,జనవరి 18,సూర్య మేజర్ న్యూస్**

తానూర్ మండలం ఉమ్రీ(కె)గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్ 100మంది కార్యకర్తలతో ముధోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్ సమక్షంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా ఆయన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ముధోల్ నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. అంతేకాకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా బిఆర్ఎస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు.



సూర్య

శుక్రవారం, 19 జనవరి 2024

## నియమాలకు విరుద్ధంగా నూతన ఇంటి నిర్మాణానికి అనుమతులిచ్చిన గ్రామ పంచాయతీ ఈఓ

**ముధోల్, జనవరి18,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన ముధోల్‌లోని బట్టి గల్లికి చెందిన భాస్కరోళ్ల చిన్నుబాయి (భర్త:భాస్కరోళ్ల పోతన్న), (భర్త :ఇరువురి మధ్య స్థల వివాదం ఉంది.స్థల వివాదం పరిష్కారం అయ్యే వరకు ఇంటి నిర్మాణానికి అనుమతులు ఇవ్వొదంటూ గ్రామ పంచాయతీ అధికారులకు దరఖాస్తు ద్వారా తెలిపాడు. అయితే గ్రామ పంచాయతీ ఈఓ ఏకపక్షంగా తమను సంప్రదించకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇంటి నిర్మాణానికి అనుమతులివ్వడం సరైన నిర్ణయం కాదని పేర్కొన్నారు. ఏ నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణానికి అనుమతులిచ్చారో తెలియజేయాలనీ బుధవారం గ్రామ పంచాయతీ ఈఓ ని వివరణ కోరారు. తమ దగ్గర స్థల పత్రాలున్న వారికీ ఎలా అనుమతులిస్తారని అడగ్గా ఆ పత్రాలు చెల్లవని ఈఓ తమతో అన్నారని తెలిపారు. ఉన్నతధికారులు సైతం తమ గోడును గుర్తించి నిష్పాక్షంగా విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు.



### నియమాలకులోబడే ఇంటి నిర్మాణానికి అనుమతులిచ్చాం -ఈఓ పోతన్న యాదవ్

గ్రామ పంచాయతీ నియమాలకు లోబడే ఇంటి నిర్మాణానికి అనుమతులిచ్చుమని ఈఓ పోతన్న యాదవ్ తెలిపారు.సమస్యను సామరస్యంగా పరిష్కరించాలనే ధేయంతో భాస్కరోళ్ళ పోతన్న కి నోటీసులుచ్చామని తగు సమయంలో ఆయన స్పందించకపోగా నూతన ఇంటి నిర్మాణానికి అనుమతులిచ్చామని అయిన నియమాలను ఉల్లగించకుండా నిస్పాక్షంగా తమ విధులు నిర్వహించామని వివరనిచ్చారు.

## పేద ప్రజల సంక్షేమమే ధ్యేయం

**ముధోల్,జనవరి18,సూర్య మేజర్ న్యూస్**



పేద ప్రజల సంక్షేమమే ప్రధాన ఆశయంగా పని చేస్తున్నామని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పేర్కొన్నారు. బాసర గ్రామానికి చెందిన గంగారాం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో గుండె ఆపరేషన్ చేసుకున్నారు. పేద కుటుంబం కావడంతో స్థానిక నాయకులు ఎమ్మెల్యే రామారావు పటేల్‌ను కలువగా రూ.5 లక్షల ఎల్వోసీని మంజూరు చేయించారు. మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు ఎల్వోసీ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లక్ష్మీ నర్సాగౌడ్, సీనియర్ నాయకులు విశ్వనాథ్ పటేల్, సిహెచ్ సాయినాథ్ తదితరులు ఉన్నారు.

## రెండు వాహనాలు ఢీ: ముగ్గురికి తీవ్ర గాయాలు

**ముధోల్, జనవరి18,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండల కేంద్రంలోని కంటి ఆసుపత్రి సమీపంలోని రహదారిపై మంగళవారం రెండు వాహనాలు ఢీకొన్న ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మినీ ట్యాక్సీ, టవేరా వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయని వారిని భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## రైతులకు అందుబాటులో ఎరువులు

**ముధోల్, జనవరి18,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండలం ప్రాథమిక సహకార సంఘం బిద్రేల్లి ఆధ్వర్యంలో మండలంలోని చింతకుంట, కారేగావ, గోదాంలో యూరియా, అదేవిధంగా ముధోల్, బాసర అష్ట, బొరేగావ్ లో డిఏపి ఎరువులు అందుబాటులో ఉన్నాయని మంగళవారం పీఏసీఎస్ ఛైర్మన్ వెంకటేష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. డీఏపీ రూ. 1350, యూరియ రూ. 267, పోటాష్ రూ. 1700 ధర ఉన్నట్లు తెలిపారు. కావాల్సిన వారు ఆధార్ కార్డు జిరాక్స్‌తో కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**ముధోల్, జనవరి18,సూర్య మేజర్ న్యూస్**

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని మంగళవారం భైంసా పోలీసులు పట్టుకున్నారు. భైంసా మండలంలోని దెగాం గ్రామ శివారు వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా నిజామాబాద్‌కు చెందిన షేక్ మొయిజ్ ఐచర్ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 250 క్వింటాల్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకుని సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ కు అప్పగించినట్లు పేర్కొన్నారు. అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## గ్రామాల్లో హరిదాసుల సందడి

**ముధోల్, జనవరి18,సూర్య మేజర్ న్యూస్**

గ్రామాల్లో హరిదాసుల సందడి సంక్రాంతి వచ్చిందంటే చాలు నెలరోజులు ముందే హరిదాసులు గ్రామాల్లో సందడి చేస్తారు. ముధోల్ లో మంగళవారం ఆయా విధుల గుండా కాళ్లకు గజ్జలు కట్టుకుని చేతుల్లో చిడతలు పెట్టుకొని తలపై అక్షయపాత్ర ధరించి శ్రీరామ రామ అంటూ ప్రత్యేక పాటలు పాడుతూ సందడి చేశారు. ప్రతి ఇంటింటికి తిరుగుతూ అక్షయ పాత్రలో కానుకలను స్వీకరించారు. సంక్రాంతి వచ్చింది అంటే ఆనందం హరిదాసుల ద్వారానే ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లో సందడిగా మారుతుంది.

## విద్యుత్ సమస్యల పరిష్కార వేదికకు విశేష స్పందన

### - చేన్లలో మీటర్లు బిగించకుండ రైతుల నుంచి బిల్లులు వసూలు

**అదిలాబాద్ జనవరి 18 సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమస్యల పరిష్కార వేదికకు విశేష స్పందన లభించింది. నేరడిగొండ,ఇచ్చోడ, బజార్ హాత్నూర్, మండలాల నుంచి వినియోగదారులు,తమ సమస్యలను పరిష్కార వేదిక అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.ఇచ్చోడ మండలంలోని ముక్రా భి గ్రామ రైతులు,తమ చేన్లలో విద్యుత్ లైన్ కోసం రూపాయలు 6500 చొప్పున ఒక్కొక్కరు 52 మంది,3,38,000 రూపాయలు,గత సంవత్సరం 2021 లో బ్యాంకులో డీడీలు కట్టారు.అందులో పది మంది రైతులకు,విద్యుత్ కంబాలు వేసినట్లు,మిటర్లు బిగించినట్లు,విద్యుత్ బిల్లులు వచ్చాయి,అట్టి విషయాన్ని జిల్లా ఉన్నత అధికారుల,దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదు.అయితే ఇచ్చోడ మండలకేంద్రంలో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక ఉందని తెలుసుకొని, ముక్ర గ్రామ రైతులు,సర్పంచ్ మారుతి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు.వెంటనే అధికారులు పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా గ్రామంలో వాటర్ ట్యాంక్ దగ్గర జెడ్పి,రోడ్ పై నుండి వైర్లు వేలాడుతున్నందున,రెండు కొత్త ఫోల్ లు (కంబాలు) వేయాలని కోరారు. ఆర్టీసీ బస్సు,స్కూల్ బస్సు, రైతుల పత్తి వాహనాలకు,తగులుతున్నాయి.అట్టి సమస్య పై సంబంధిత అధికారులు. దృష్టి సారించిడం లేదని సర్పంచ్ ఆరోపించారు. అక్కడ ఎటువంటి ప్రమాదం జరిగిన విద్యుత్ శాఖ వారే బాధ్యత వహించాలని గ్రామ సర్పంచ్ సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆడావ్ మారుతి, ఏడిసిసి వైస్ చైర్మన్ సలీం ఖాన్, రైతులు నజీర్, సురేష్, ఫిరోజ్ ఖాన్,కాసిరాం తది తరులు పాల్గొన్నారు.

## శిశు మందిర్ నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించిన హైకోర్టు న్యాయవాది

**ముధోల్, జనవరి18,సూర్య మేజర్ న్యూస్**



ముధోల్ మండల కేంద్రములో శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలను హైకోర్టు న్యాయవాది నరేష్ రెడ్డి సందర్శించి పాఠశాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మితమవుతున్న పాఠశాల భవన నిర్మాణ పనులను పరిశీలించి సలహాలు సూచనలు ఇచ్చారు. నూతన భవన నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. వీరివెంట ఎన్ఆర్ఐ అయ్యన్నగారి శ్రీకాంత్, నిర్మల్ జిల్లా సహ సంఘచాలక్ సాదుల కృష్ణదాస్, ఆదిలాబాద్ విభాగ్ సహ కార్యదర్శి సరుకొండ దామోదర్, హైకోర్టు న్యాయవాది నిమ్మల ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ అయ్యన్నగారి శ్రీకాంత్ రూ. 27000ల చెక్కును భవన నిర్మాణ పనుల నిమిత్తం విరాళంగా అందించారు. వారికి పాఠశాల ప్రబంధ కారిణి సభ్యులు, ప్రధానోపాధ్యాయులు సారథి రాజు ధన్యవాదాలు తెలియజేశారు.

## బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి

**ముధోల్, జనవరి18,సూర్య మేజర్ న్యూస్**



నియోజకవర్గంలోని బడుగు బలహీన వర్గాల వారి అభివృద్ధికి అన్నివిధాల కృషి చేస్తానని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. గురువారం ముధోల్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని లబ్ధిదారులకు 369 షాది ముబారక్, కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. వీటిలో 138 షాది ముబారక్, 231 కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముధోల్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, సమస్యల సాధన కోసం శాయశక్తులా కృషి చేస్తానని ఆయన అన్నారు. ముధోల్ నుండి పంచగుడి వరకు నూతన రహదారి నిర్మాణం కోసం కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కోమల్ రెడ్డి, స్థానిక తహసీల్దార్ అతికొద్దీన్, ఆయా మండలాల తహసీల్దార్లు, మాజీ జెడ్పిటిసి లక్ష్మీ నర్సాగౌడ్, బాసర జెడ్పిటిసి వసంత రమేష్, ముధోల్ ఎంపిటిసి దేవోజి భూమేష్, స్థానిక సర్పంచ్ వెంకట పూర్ రాజేందర్, ముధోల్ మండల బీజేపీ అధ్యక్షుడు కోరి పోతన్న, తాటివార్ రమేష్, కౌన్సిలర్లు, జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, రెవెన్యూ అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది నియోజకవర్గ లబ్ధిదారులు, ప్రజలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నిత్యన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు

**నిర్మల్ జనవరి 18, సూర్య మేజర్ న్యూస్**

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని శ్రీ గండి రామన్న క్షేత్రంలో గల సాయిబాబా ఆలయంలో గురువారం నిత్యన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిత్యాన్నదాన కార్యక్రమం ఆలోచన రావడం అభినందనీయమని అన్నారు. సాయిబాబా ఆలయం ఎంతో ఆహ్లాదకరంగా ఉందని, బాబా ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని అన్నారు. అంతకుముందు బాబాకు ప్రత్యేక పూజలు జరిపారు. డీసీసీ అధ్యక్షులు నిత్యన్నదానానికి రూ. 51,116 వేల విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, గాంగోని బురాజ్ ,ఆకుల హరీష్,కొంతం గణేష్,కొట్టే శేఖర్ ,రాంరెడ్డి,పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం, 19 జనవరి 2024

## శ్రీ రాములోరి అక్షింతలు వితరణ

**ముధోల్: 18జనవరి,సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని ఎడ్బిడ్ గ్రామంలో గురువారం ఇంటింటికి అయోధ్య శ్రీరాములోరి అక్షింతలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వర్ణలత దత్తాత్రి మాట్లాడుతూ.. ఈ నెల 22వ తేదీన జరిగే శ్రీ బాలరాముడి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిలో పండుగలా నిర్వహించాలని కోరారు. మహిళలు హారతిలతో స్వాగతం పలికి అక్షింతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నిమ్మ పోతన్న, నాయకులు భూమన్న, సాయి రెడ్డి, భూమేష్, ఉదయ్ కుమార్, భోజన్న, గంగాధర్, సాయినాథ్, సుధాకర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## హృద్రోగ సమస్యలపై అవగాహన కార్యక్రమం

**శ్రీరాంపూర్, జనవరి 18, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలో ఆర్కే 6 గనిలో గురువారం వైద్య ఆరోగ్య విభాగము ఏరియా ఎల్త్ అధికారి లోక్ నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో హృద్రోగ సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.




ఇందులో భాగంగా మాట్లాడుతూ గుండెపోటు లక్షణాలు, నివారణ చర్యలు, గుండెపోటు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ఉద్యోగుల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ జాగ్రత్తలు పాటిస్తూ వ్యక్తిగత పరిశుభ్రత అత్యవసరమని తెలియజేశారు. గని మేనేజర్ తిరుపతి ఎస్ ఓ ఎం మాట్లాడుతూ డాక్టర్ సలహాలు సూచనలు పాటించాలని,మద్యపానం ధూమపానం మాంసాహారం కోకుండా కూరగాయలకు పండ్లకు అధిక ప్రాముఖ్యత ఇస్తూ మన ఆరోగ్యం మన చేతిలో ఉన్నదని తెలుసుకొని జాగ్రత్త పడాల్సిన అవసరం ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కథాశి శ్రీనివాస్ రక్షణాధికారి, మర్రి కొమరయ్య డిప్యూటీ మేనేజర్, మహేష్ ఇంజనీర్, కే సునీల్ కుమార్ సీనియర్ పర్సనల్ ఆఫీసర్, ఎస్పీ వర్మ సర్వే ఆఫీసర్, ఎం ప్రశాంత్ సీనియర్ అండర్ మేనేజర్, రంజిత్ కుమార్ సీనియర్ అండర్ మేనేజర్, శరత్ ఎం జి టి, గుర్తింపు సంఘ నాయకులు, ముసుగు సమ్మయ్య డిప్యూటీ జనరల్ సెక్రటరీ కే గణేష్,తోట మహేష్,రామచందర్, లక్ష్మణ్,సిబ్బంది,ఉద్యోగులు, అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## ప్రజా సేవకునికి ఘనంగా సన్మానం

**భైంసా,జనవరి 18,సూర్య మేజర్ న్యూస్**

గ్రామీణ్ సపోర్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కదారి నరేష్ తన ఫౌండేషన్ ద్వారా ముధోల్ నియోజకవర్గంలోని అనేక గ్రామాలలో వృద్ధులకు,పారిశుద్ధ్య కార్మికులకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ



చేయడమే కాకుండా, ఉన్నత చదువు చదవాలనుకున్న ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు ఆర్థికంగానూ సహాయ సహకారాలు అందించారు. ఆయన సేవలకు గాను ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు కదారి నరేష్ మాట్లాడుతూ మున్ముందు కూడా తన సేవా కార్యక్రమాలను అమలు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ నిర్మల్ జిల్లా గౌరవ అధ్యక్షులు జి.రాజేశ్వర్, హల్దా సర్పంచ్ సాయినాథ్,ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకార్ లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని...ఒకరు మృతి

**కుబీర్,జనవరి 18,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండలం బాకోట్ గ్రామ సమీపాన ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... బైంసా నుండి కుబీర్ మండలానికి బయలుదేరిన బస్సు బాకోట్ గ్రామం వద్ద నడుచుకుంటూ వెళుతున్న తానూర్ మండలం మసల్గా గ్రామానికి చెందిన శివాజీ (34)అనే వ్యక్తిని వెనుక నుండి వచ్చి ఢీ కొట్టిందని తెలిపారు. దీంతో శివాజీ అక్కడికక్కడే మృతి చెందాడు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసు సిబ్బంది ప్రమాదం బస్సు వల్ల జరిగిందా లేక అదుపుతప్పి రోడ్డు పై పడిపోయాడా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

## రొంపల్లి నుండి గుండాల రోడ్డును పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మరల పునర్నిర్మిస్తాం -కోతకు గురైన రోడ్డును వారం రోజుల్లో పూర్తి చేస్తామని గుండాల గ్రామస్తులకు జిల్లా ఎస్పీ హామీ




**ఆసిఫాబాద్ ప్రతినిది 18 జనవరి సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లోని మారుమూల గిరిజన ప్రాంతమైన గుండాల గ్రామంకు రోడ్డు నిర్మించాలని గుండాల గ్రామస్తులు ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కే.సురేష్ కుమార్ జిల్లా పోలీస్ కార్యాలయం నందు గురువారం కలిశారు. గతంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వేసిన రోడ్డు కోతకి గురకడం వల్ల రాకపోకలకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గుండాల గ్రామస్తులు ఎస్పీ విన్నవించారు. ఈ సమస్య పట్ల జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ సానుకూలంగా స్పందించి గతంలో రొంపల్లి నుండి గుండాల గ్రామానికి సుమారు 7 కిలోమీటర్ల రోడ్డు నిర్మించడం జరిగిందని భారీ వర్షాలకు ఆ రోడ్డు కోతకు గురి కావడం బాధాకరమని,తిరిగి ఆ రోడ్డును జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల్లో పునర్నిర్మిస్తామని గుండాల గ్రామస్తులకు ఎస్పీ హామీ ఇచ్చారు. పోలీస్ శాఖ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని అన్నారు .ఈ కార్యక్రమంలో గుండాల సర్పంచ్ కోట్నాక జంగు భాయ్, మాజీ ఎంపిటిసి కోవా మోతిరాం, మర్సు కోల రాము మర్సుకొల అశోక్ ,కోట్నాక పత్తు బాయ్ మరియు గుండాల గ్రామస్తులు పాల్గొన్నారు.

## అధ్వాన రోడ్లతో అవస్థలు



**మందమర్రి టౌన్, జనవరి 18, సూర్య మేజర్ న్యూస్.**

మందమరి మార్కెట్లో అధ్వానంగా తయారైన రహదారి విస్తరణ పనులను వెంటనే చేపట్టి దుమ్ము ధూళి నుండి పట్టణ ప్రజలకు విముక్తి కలిగించాలని కోరుతూ మార్కెట్ వ్యాపారస్తుడు మాయ రమేష్ గురువారం మందమర్రి మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాయ రమేష్ మాట్లాడుతూ మందమర్రి మార్కెట్లో ప్రధాన రోడ్లు దెబ్బ తినడంతో నిత్యం వచ్చి పోయే వాహనాలతో దుమ్ము ధూళితో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, సాయిబాబా ఆలయం నుండి మార్కెట్ ప్రధాన చౌరస్తా వరకు ఇరుకైన రోడ్లతో పట్టణ ప్రజలు పడుతున్న గోసను తీర్చే విధంగా అడుగులు వేసి యుద్ధ ప్రాతిపదికన రోడ్డు విస్తరణ పనులు చేపట్టి నూతన రోడ్డు వెయాలని మున్సిపల్ కమిషనర్ ను కోరడం జరిగిందని తెలిపారు.

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి నివాళులు

**నిర్మల్ జనవరి 18, సూర్య మేజర్ న్యూస్**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆయన విగ్రహానికి మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి గురువారం నివాళు లర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మండలంలో ప్రభుత్వ ఆఫీసులను ఆకస్మితిగా తనిఖీ చేసిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్

**వేమనపల్లి,జనవరి 18 సూర్య మెజార్ న్యూస్**



వేమనపల్లి మండలంలోని ప్రభుత్వ ఆఫీసులను మంచిర్యాల జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ గురువారం ఆకస్మితిగా తనిఖీ చేశారు. మండలంలో రోడ్డు కనెక్టివిటీ ఆశ్రమ పాఠశాల ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం తనిఖీ చేశారు. డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ పీహెచ్‌లో స్టాఫ్ నర్స్ లేక డెలివరీలు అవుతలేవని కలెక్టర్‌కు వివరించారు. అనంతరం తహసిల్దార్, ఎంపీడీవోకార్యాలయం తనిఖీ చేశారు. అనంతరం ప్రాణహిత పుష్కర ఘాట్ పరిశీలించారు. మహారాష్ట్ర నుండి తెలంగాణకు వచ్చిపోయే ప్రయాణికులకు ఎలాంటి సౌకర్యం ఉంటుంది సిరువంచ మరియు హైరి ఇక్కడ నుండి ఎంత దూరంలో ఉంటుంది ,వారు నిత్యవసర సరుకులు ఎక్కడి నుండి తీసుకొచ్చుకుంటారని అని ఎంపీ ఓ బాపూరావు తహసిల్దార్ సదానందంని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం పాఠశాల హెచ్‌ఎం జ్ఞానేశ్వర్ ,ఎంపీడీవో, ఎమ్మార్వో ,సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు వేసుకోవాలి - జెడ్పి సీఈవో సుధీర్ కుమార్

**సోన్, జనవరి 18 సూర్య మేజార్ న్యూస్**



గ్రామ పంచాయతీల అభివృద్ధికి ముందుగానే ప్రణాళికలు వేసుకోవాలని జెడ్పి సీఈవో అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ మీటింగ్ హాలులో గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో జెడ్పి సీఈవో మాట్లాడుతూ రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఆయా గ్రామ పంచాయతీల అభివృద్ధికి ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని గ్రామ అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులను, రాష్ట్ర ప్రభుత్వ నిధులను గ్రామాల అభివృద్ధి కొరకు ప్రణాళిక ప్రకారం ఉపయోగించాలని, గ్రామాలలో నీటి వసతి, పరిశుద్ధ పనులకు, రోడ్డు పనులకు నిధులను ఎలా ఉపయోగించుకోవాలో గ్రామాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ రెడ్డి, తాసిల్దార్ శివరాజ్, ఎంపీఓ కలీం, మండల అధికారులు, ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వినోద్కు కృతజ్ఞతలు తెలిపిన చైర్పర్సన్

**బెల్లంపల్లి టౌన్,జనవరి 18 సూర్య మెజార్ న్యూస్**

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్కు మున్సిపల్ చైర్పర్సన్ జక్కుల శ్వేత ఓ ఫోర్ లీడర్ బండి ప్రభాకర్.ధన్యవాదాలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ. కౌన్సిల్ సభ్యులు తనపై మోపిన అవిశ్వాసాన్ని ఎమ్మెల్యే సహకారంతో నెగ్గి మరోసారి చైర్పర్సన్ పదవి చేపట్టేందుకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే సహకారం మరిచిపోలేనిదన్నారు. పట్టణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాంగ్రెస్ నాయకుడు చెప్ప మనోహర్ కాంగ్రెస్ కౌన్సిలర్ రాము నాయక్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ అభ్యర్థి బల్మూరికి శుభాకాంక్షలు తెలిపిన మహంత్ అర్జున్

**మందమర్రి టౌన్, జనవరి 18, సూర్య మేజర్ న్యూస్.**

ఎన్ ఎస్ యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట నర్సింగరావు ను కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం అధికారికంగా ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఖరారు చేసిన నేపథ్యంలో వారిని మాజీ ఎన్ ఎస్ యూఐ స్టేట్ సెక్రెటరీ ఖమ్మం జిల్లా ఇంచార్జి మహంత్ అర్జున్ కుమార్ గురువారం గాంధీ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహంత్ అర్జున్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్సీ గా ఎన్నుకున్న అనంతరం అత్యంత చిన్న వయసున్న అభ్యర్థిగా బల్మూరి వెంకట్ రికార్డు సృష్టించనున్నారని, దేశంలోనే అత్యంత పిన్న వయస్కుడిగా శాసనమండలికి ఎన్నికైన వ్యక్తిగా బల్మూరి వెంకట్ గుర్తింపు పొందనున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో బల్మూరి వెంకట్ ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అలంకించాలని ఆకాంక్షించారు.

## పుట్టిన రోజు సందర్భంగా క్రికెట్ కిట్టు పంపిణీ

**లక్షెట్టిపేట, జనవరి 18, సూర్య మేజర్ న్యూస్.**

శ్రీ శివ సాయి గణేష్ సేవా సమితి అధ్యక్షుడు పాటి బండ్ల శ్రీరామమూర్తి మనమడు రాయ్ జన్మదిన సందర్భంగా సాయిబాబా యూత్ గోదావరి రోడ్ యువకులకు క్రికెట్ కిట్టు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో సేవ సమితి సభ్యులు నార్ల సుమాతమ్మ. పాటిబండ్ల ప్రసన్నమ్మ. వినోద్ శర్మ. నల్మాస్ ధనలక్ష్మి శ్రీనివాస్. పాలకుర్తి శ్రీనివాస్. భువనగిరి లక్ష్మణ్. పెట్టం తిరుపతి. తదితరులు పాల్గొన్నారు

## బహుజనులకు నిజమైన స్వేచ్ఛనిచ్చిన మహా నాయకుడు ఎన్టీఆర్

### తెదేపా పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షులు సంజయ్ కుమార్

**మందమర్రి టౌన్, జనవరి 18, సూర్య మేజర్ న్యూస్.**



పటేల్ పట్వారి వ్యవస్థని రూపుమాపి బహుజనులకు నిజమైన స్వేచ్ఛనిచ్చిన మహా నాయకుడు నందమూరి తారక రామారావు అని తెదేపా పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షులు సంజయ్ కుమార్ అన్నారు. ఎన్టీఆర్ 28వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం మందమర్రి పట్టణంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి సంజయ్ కుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పేద ప్రజలకు రూపాయికి కిలో బియ్యం అందించి పేదల పెన్నిధిగా నిలిచారనీ, బహుజనుల రాజ్యాన్ని సాధించిన ఏకైక నాయకుడు బహుజనుల ఆరాధ్య దేవుడనీ అలాంటి మహానాయకుడు మళ్ళీ పుట్టాలనీ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తెదేపా కార్యకర్తలు మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయ సాధనకు నిరంతరం తపిస్తున్న సంజయ్ కుమార్ ను పలువురు నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి ఎండి షరీఫా, జిల్లా నాయకులు వాసాల సంపత్, పట్టణ మహిళా అధ్యక్షులు ఆర్ జయ, కరిడే తిరుపతి, జిల్లా నాయకులు పెంచికల్ రాజేశ్వర్ రావు, కోవెల కృష్ణయ్య, మండల నాయకురాలు సుగుణ, పట్టణ ఉపాధ్యక్షులు జూపాక సంధ్య, కమలా, మండల ఇంచార్జి విజయగిరి శంకర్, గిర్నాల శ్రీనివాస్, వడ్నాల సత్యనారాయణ, చాట్లపెల్లి రాజేష్, నర్సయ్య, భాగ్య, జయ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలలో రాణించి సింగరేణి సంస్థకి మంచిపేరు తీసుకురావాలి ఏరియా జీఎం మనోహర్

**మందమర్రి టౌన్, జనవరి 18, సూర్య మేజర్ న్యూస్.**

క్రీడ స్ఫూర్తితో పోటీల్లో క్రీడాకారులు రాణించి కోల్ ఇండియా స్థాయిలో మరెన్నో బహుమతులు గెలుపొంది భవిష్యత్ లో సింగరేణి సంస్థకి మంచి పేరు తీసుకురావాలని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎ.మనోహర్ అన్నారు. గురువారం మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలో డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ క్రీడాకారులకు %d% క్రీడాకారిణిలకు, కళాకారులకు 2022-23 సంవత్సరానికి సంబంధించిన క్రీడా దుస్తులను జీఎం ఏ మనోహర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం ఏ రాజేశ్వర్ రెడ్డి, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, అధికార సంఘం అధ్యక్షులు పైడిశ్వర్, డివైపిఎం మైత్రేయ బందు, క్రీడల గౌరవ కార్యదర్శి కార్తీక్, క్రీడల సమన్వయకర్త రవికుమార్, జనరల్ కెప్టెన్ చిన్నయ్య, మైదానం ఇన్చార్జ్ నస్పూరి తిరుపతి, అధికారులు యూనియన్ నాయకులు క్రీడాకారులు, కళాకారులు పాల్గొన్నారు.

## సర్పంచుల పదవీకాలం పెంచి, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావుకు వినతి పత్రం అందజేత

**నిర్మల్ జనవరి 18, సూర్య మేజర్ న్యూస్**

గ్రామపంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ఈ నెలాఖరుతో ముగియనున్న నేపథ్యంలో సర్పంచుల పదవీ కాలాన్ని పెంచాలని సర్పంచ్ ఫోరం జిల్లా అధ్యక్షులు వినోద్ కుమార్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావుకు గురువారం వినతి పత్రం అందజేశారు. గత ఏడాదిన్నర నుండి ఎస్ఎఫ్సి నిధులను రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు జమ చేయడం లేదని అన్నారు. కోవిడ్ కారణంగా చెక్ పవర్ ఇవ్వకపోవడంతో రెండున్నర సంవత్సరాల సమయం వృధా అయిందని, సర్పంచ్‌ల పదవీకాలం ముగిస్తే ప్రత్యేక అధికారులను నియమించే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని విన్నవించారు. ఇందులో ఆయా గ్రామాల సర్పంచులు భూమేష్, హన్మ గౌడ్, ప్రకాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జీఎం మనోహర్ సమీక్షా

**మందమర్రి టౌన్, జనవరి 18, సూర్య మేజర్ న్యూస్.**



ఈ నెల 26న నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో గురువారం పలు విభాగాల అధికారులతో ఏరియా జీఎం ఎ. మనోహర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జీఎం మాట్లాడుతూ మందమర్రి సింగరేణి పాఠశాల మైదానంలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వేడుక విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వేడుకల్లో వీక్షకులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సౌకర్యాలతో కూడిన చర్యలు చేపట్టాలని అధికారులకు సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం రాజేశ్వర్ రెడ్డి, డివై జీఎం ఈ అండ్ ఎం జి.నాగరాజు, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు, ఏరియా స్టోర్ ఎస్ఇ (ఈ అండ్ ఎం) పైడిశ్వర్, రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ డివైసీఎంవో ఎం.ఉష, పలు డిపార్ట్మెంట్ల అధికారులు, అన్ని గనుల మేనేజర్లు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం, 19 జనవరి 2024

# నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

మొదటి పేజీ తరువాయి...



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉప కేంద్రాల నిర్మాణాలకు ప్రభుత్వ స్థలాలను ఎంపిక చేసి ప్రతిపాదనలు పంపించాలని, పాఠశాలల్లో బాలబాలికలకు ప్రత్యేక మూత్రశాలలను రెండు నెలల లోగా పూర్తి చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్, వ్యవసాయ, నీటిపారుదల, ఉద్యానవన, పురపాలక శాఖలు, ఇతర శాఖల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై 10 రోజులలోగా మండలాల వారిగా, శాఖల వారిగా సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, అధికారులు సిద్ధంగా ఉండాలని తెలిపారు. విధుల పట్ల అలసత్వం, నిర్లక్ష్యం వహించినట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

బెల్లంపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. కొనసాగుతున్న పనులకు సంబంధించిన అనుమతులు తీసుకొని త్వరగా పూర్తి చేసే విధంగా కృషి చేయాలని, ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లా అడ ప్రాజెక్టు నుండి కాకుండా ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి త్రాగునీటిని బెల్లంపల్లికి సరఫరా చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని, సింగరేణి సంస్థ పరిధిలో నియోజకవర్గంలో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై నివేదిక అందించాలని తెలిపారు. పెన్షనాదారులకు సకాలంలో పెన్షన్ అందించాలని, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో జాబ్కార్డులు కలిగి అర్హత గల కూలీలకు పని కల్పించాలని తెలిపారు. నియోజకవర్గంలో చేపట్టిన రహదారులు, వంతెనల నిర్మాణ పనులను ప్రణాళికబద్ధంగా పూర్తి చేయాలని, రెవెన్యూ, అటవీ భూములకు సంబంధించిన అనుమతులపై ప్రత్యేక దృష్టి సారించి నిబంధనల ప్రకారం త్వరగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాప్రతినిధులుగా ప్రజల సేవ కోసమే పని చేస్తామని, పనులు చేసేందుకు అవసరమైన నిధులను రాష్ట్ర ప్రభుత్వం నుండి తీసుకువచ్చి పూర్తి చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా అధికారులు తమను సంప్రదిస్తే సంపూర్ణ మద్దతు అందించి పనులు జరిగేలా సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, మందమర్రి, గోలేటి ఏరియా జనరల్ మేనేజర్లు మనోహర్, రవిప్రసాద్, తహశిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించాలి

## -జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిది 18 జనవరి సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని 335 గ్రామపంచాయతీలలో ప్రాథమిక అవసరాలను గుర్తించి సదుపాయాలు కల్పించేందుకు అభివృద్ధి ప్రణాళికలను పకడ్బందీగా రూపొందించాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో గ్రామ అభివృద్ధి ప్రణాళికపై పంచాయతీ కార్యదర్శులతో ఇంజనీరింగ్, మహిళ అభివృద్ధిపై ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన గ్రామపంచాయతీల అభివృద్ధి ప్రణాళికలను పకడ్బందీగా రూపొందించాలని, గ్రామాలలో పనిచేస్తున్న 29 శాఖలను సమన్వయం చేసుకొని గ్రామసభలను నిర్వహించి ప్రణాళిక రూపొందించి ఈ-గ్రామసభ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రతి గ్రామపంచాయతీలో గ్రామసభలను నిర్వహించాలని,శిశు,మహిళ అభివృద్ధి, ఆరోగ్యం అంశాలపై పరిశీలించి గ్రామసభలలో వివరాలు తెలియజేయాలని,ప్రజలతో,గ్రామపంచాయతీ పాలకవర్గంలో చర్చించి ప్రణాళిక రూపకల్పనకు కృషి చేయాలని, ఆయా గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు,రోడ్లు, భవనాల నిర్మాణాలు, త్రాగునీరు, వ్యవసాయం, ఇతర రంగాలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని,సి.ఎస్.ఆర్. నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా పర్యవేక్షించాలని తెలిపారు.రూపొందించిన ప్రణాళికల వివరాలను ఈనెల 31వ తేదీలోగా ఈ-గ్రామ స్వరాజ్ పోర్టల్ లో నమోదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు,మండల పరిషత్ అభివృద్ధి అధికారులు,మండల పంచాయతీ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన దరఖాస్తుల క్షేత్ర పరిశీలన పకడ్బందీగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మొదటి పేజీ తరువాయి...



రెండు పడకగదులు ఇల్లు, ప్రభుత్వ ఉద్యోగాల కోసం,ఇతరత్రా దరఖాస్తులపై అర్జీదారులకు వ్రాతపూర్వకంగా సమాచారం అందించాలని అన్నారు. అర్హులైన ఓటర్లను నమోదు చేయించాలని,ఫిబ్రవరి 8న తుది ఓటరు జాబితా ప్రచురించనున్న నేపథ్యంలో సమగ్ర ఓటర్ జాబితా రూపకల్పనకు అధికారులు క్షేత్ర స్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఓటర్ నమోదు, మరణించిన, చిరునామా మార్పులు, చేర్పులు వంటివి ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఈ నెల 15 ప్రారంభించిన పీఎం - జన్ మన్ పథకం అమలుకు పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. మండలాలు, గ్రామాల వారిగా పివిటిజి కుటుంబాలను గుర్తించి పథకంపై వివరించి ఆధార్, ఓటరు, కుల ధ్రువీకరణ పత్రాలు అందించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం స్త్రీ శిశు సంక్షేమ శాఖపై కలెక్టర్ సమీక్షిస్తూ, అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు, గర్భిణీలు, బాలింతలకు ప్రతిరోజు పౌష్టికాహారం అందించాలని సూచించారు. చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ వహించి సామ్- మామ్ పై నిరంతరం పర్యవేక్షించాలని సీడీపీఓ లను ఆదేశించారు.ఈ సమావేశాలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్త, ఆర్డీఓ స్రవంతి, డిఆర్డీఓ కిషన్, జడ్పీ సీఈఓ గణపతి, డిపిఓ శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ శైలజ, డిడి దిలీప్ కుమార్,ఎంపీడీఓ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 16న

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వార్షిక సర్వసభ్య సమావేశం

## - జిల్లా అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు) బి.రాహుల్

**మంచిర్యాల,జనవరి 18,సూర్య మేజర్ న్యూస్ :**

ఫిబ్రవరి 16వ తేదీన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వార్షిక సర్వసభ్య సమావేశంతో పాటు నూతన కార్యవర్గ ఎన్నికల ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు) బి.రాహుల్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్లో సొసైటీ వార్షిక సర్వసభ్య సమావేశం, కార్యవర్గ ఎన్నిక సంబంధిత రాష్ట్ర శాఖ ఉత్తర్వులను జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, కార్యదర్శి డా? సాగి అనిల్కుమార్, వైస్చైర్మన్ చందూరి మహేందర్తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా శాఖ అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వార్షిక సర్వసభ్య సమావేశం, నూతన కార్యవర్గ ఎన్నిక ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీలో శాశ్వత సభ్యత్వం గల పోషకులు, ఉప పోషకులు, జీవిత సభ్యులు, జీవిత సహచరులతో ఫిబ్రవరి 16న సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో వార్షిక సర్వసభ్య సమావేశం, నూతన కార్యవర్గ ఎన్నిక ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని, ఇందులో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా శాఖలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నమోదు అయిన శాశ్వత సభ్యత్వం పొందిన వారు తమ రెడ్ క్రాస్ గుర్తింపు కార్డు / ఆధార్ కార్డు / ఓటరు గుర్తింపు / డ్రైవింగ్ లైసెన్స్ / ఇతర ఫోటో గుర్తింపు కార్డులతో తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. సభ్యత్వం పొందిన వారి చిరునామా వివరాలలో మార్పులపై ప్రత్యేకంగా ఫోన్ చేసి సమాచారం సేకరించడం జరిగిందని, ఇతరు సభ్యులు చిరునామాలో మార్పులు కావాలనుకునే వారు తమ వివరాలను తగిన ఆధారాలతో లిఖిత పూర్వకంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో గల రెడ్ క్రాస్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ మేనేజ్మెంట్ కమిటి సభ్యులు వ్యాసభట్ రాధాక్రిష్ణ, జిల్లా కోశాధికారి పడాల రవీందర్, జిల్లా కమిటి సభ్యులు మధుసూదన్రెడ్డి, కాసర్ల శ్రీనివాస్, సత్యపాల్ రెడ్డి, ఎడ్ల కిషన్, నాగేందర్ పాల్గొన్నారు.

